RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 282 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

ఆదివారం 16 జూన్ 2024

# ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

-ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు.



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 15:
గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీరు అందించడంపై దృష్టిపెడతానని మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. తాను నిర్వర్తించబోయే శాఖలు తన మనసుకు, జనసేన సిద్ధాంతాలకు దగ్గరగా ఉన్నాయన్నారు. 'ప్రజలకు మేలైన సేవలు అందించే భాగ్యం నాకు కలిగింది. ఎర్రచందనం, అటవీ సంపద అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతాం. అడవుల వినాశనానికి పాల్పడితే ఎంతటి వారైనా జైలుకు వెళ్లాల్సిందే. సామాజిక వనాలు పెంచాల్సిన అవశ్యకత ఉంది' అని అన్నారు.

# ఏపీలో శాసనమండలి రద్దు..?

## టిడిపి సర్కార్ సంచల నిర్ణయం..!




ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 15:
దేశమంతా ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన ఆంధ్రప్రదేశ్ రాజకీయ ఫలితాలు అంతే ఆసక్తికరంగా వచ్చాయి. దుర్భేద్యంగా కనిపించిన వైసీపీ అత్యంత బలహీన స్థితికి పడిపోగా..కూటమిగా ఏర్పడిన టీడీపీ-జనసేన-బీజేపీల పోరాటం ఫలించింది. దీంతో అఖండ మెజారిటీతో వారి ప్రభుత్వం ఏర్పాటైంది.

ఏపీలో అసెంబ్లీ సభ్యుల సంఖ్య 175. ఇందులో ఇటీవలి ఎన్నికల్లో కూటమి 164 సీట్లను గెలుచుకుంది. వైసీపీ 11 సీట్లకు పరిమితం అయింది. దీంతో శాసనసభలో పూర్తి మెజారిటీ కూటమిదే. బిల్లుల విషయంలో గానీ, చర్చల సమయంలో గానీ.. ఎలాంటి ఇబ్బందీ ఉండదు.

ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి ఏపీలో.. శాసన మండలి రద్దయింది. 2004లో అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి దీనిని పునరుద్ధరించారు. అలా బహుశా 2007 నుంచి మనుగడలోకి వచ్చింది. రాష్ట్రం విడిపోయినప్పటికీ ఏపీ, తెలంగాణలో ఇప్పటికీ శాసన మండలి కొనసాగుతోంది.

నవంబరు చివరిలో జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. కానీ, శాసన మండలిలో ఆ పార్టీకి ఒక్కరంటే ఒకరే సభ్యుడు ఉన్నారు. ఆయనే మాజీ మంత్రి జీవన్ రెడ్డి. ఇక ఏపీలో2019 అసెంబ్లీ ఎన్నికల్లో 151 సీట్లలో విజయం సాధించిన వైసీపీకీ తొలినాళ్లలో మండలిలో తగినంత ప్రాతినిధ్యం లేదు. దీంతో ప్రభుత్వం రూపొందించిన పలు బిల్లులు మండలిలో తిరస్కరణకు గురయ్యాయి. కొన్ని నిర్ణయాల విషయంలో జగన్ ప్రభుత్వం వెనక్కితగ్గింది ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులు శాసన సభ, శాసన మండలిలో ఆమోదం పొందాల్సి ఉంటుంది. అధికార పార్టీ సంఖ్యా బలంతో అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందినా, మండలిలో మోకాలడ్డే పరిస్థితి రావొచ్చు. జగన్ ప్రభుత్వం తెచ్చిన ఏపీ రాజధాని వికేంద్రీకరణ, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం వంటి బిల్లులు మండలిలో తిరస్కరణకు గురయ్యాయి.

దీంతో ఏపీ ప్రభుత్వం ఒకానొక దశలో మండలిని రద్దు చేసే ఆలోచన వరకు వెళ్లింది. శాసన మండలి రద్దు కోరుతూ అసెంబ్లీలో తీర్మానం పెట్టి ఆమోదింపజేసింది కూడా. కానీ, ఆ తర్వాత వెనక్కి తగ్గింది.

ఏపీ మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 58. వీరిలో వైసీపీ వారే 38. టీడీపీకి 8 మందే ఉన్నారు. దీంతో కీలక బిల్లుల విషయంలో ఇబ్బందులు ఖాయం. ఈ నేపథ్యంలోనే ఏపీలో శాసన మండలి రద్దకు చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే కొత్త ప్రభుత్వంలో తొలి భారీ నిర్ణయం ఇదే కానుంది. మరోవైపు ఎన్టీఆర్ మార్గంలోనే చంద్రబాబు శాసన మండలిని రద్దు చేసినట్లు అవుతుంది.

రాజకీయ అనివార్యతలు పెరిగిన పరిస్థితుల్లో అన్ని వర్గాల వారిని సమాధానపరిచాల్సి వస్తోంది. లేదంటే వెంటనే ప్రత్యర్థి ఎదురుదాడి తప్పదు. దానిప్రకారం చూస్తే చంద్రబాబు శాసన మండలి రద్దు నిర్ణయం తీసుకుంటారా? అనేది సందేహమే. కానీ, పరిస్థితుల ప్రకారం చూస్తే రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే అని చెప్పాలి.

# అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు కార్యాచరణ సిద్ధమైంది

-నేటి నుంచి ఈ ప్రక్రియ మొదలవుతుంది.


-సెప్టెంబరు 21లోగా 203 క్యాంటీన్లు ప్రారంభించనున్నారు.

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 15:
పుర, నగరపాలక సంస్థల కమిషనర్లతో పాటు ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఇందులో భాగస్వాములను చేశారు. 2019లో ప్రారంభించిన క్యాంటీన్ల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది. గతంలో మంజూరుచేసిన 203 క్యాంటీన్ భవనాల్లో 184 వరకు అప్పట్లో పూర్తయ్యాయి. పాత డిజైన్ మేరకు మిగిలిన వాటి నిర్మాణ పనులకు టెండర్లు పిలవాలని ప్రభుత్వం సూచించింది. జూన్ 15: పట్టణ స్థానిక సంస్థల కమిషనర్లు తమ పరిధిలోని క్యాంటీన్లను పరిశీలించి భవనం తాజా పరిస్థితి, ఫర్నిచర్, ఐఓటీ (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) పరికరాలు, ఇతర అవసరాలపై ప్రాథమిక నివేదిక రూపొందించాలి. జూన్ 19:




క్యాంటీన్ల పునరుద్ధరణకు పాత డిజైన్ ప్రకారం భవన నిర్మాణ పనులకు మున్సిపల్ ఇంజినీర్లు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో కలిసి కమిషనర్లు అంచనాలు సిద్ధం చేయాలి. జూన్ 30: ఇప్పటికీ భవన నిర్మాణాలు జరగని క్యాంటీన్లకు కొత్తగా పనులు చేపట్టేందుకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కమిషనర్లు స్థలాలను ఎంపికచేయాలి. క్యాంటీన్లలో నిర్వహిస్తున్న వార్డు సచివాలయాలను ఖాళీ చేయించి వాటికి ప్రత్యామ్నాయ భవనాలు చూడాలి. జులై 30: క్యాంటీన్లకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం సరఫరా చేసే ఏజెన్సీలను ఖరారు చేయాలి. ఐఓటీ పరికరాల సమీకరణ, క్యాంటీన్ల పర్యవేక్షణ, స్మార్ట్ బిల్లింగ్, విరాళాల నిర్వహణకు సాఫ్ట్వేర్ కోసం సంస్థలను ఖరారు చేయాలి. అగస్టు 10: క్యాంటీన్ భవన నిర్మాణ పనులు, కొత్తపరికరాలు, సాఫ్ట్వేర్ సమీకరణ, ఇతర మౌలిక సదుపాయాలకు ఏజెన్సీలతో చేసుకున్న ఒప్పందాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలి. అగస్టు 15: మిగిలిన క్యాంటీన్ భవనాల నిర్మాణ పనుల కోసం టెండర్లు పిలిచి గుత్తేదారు సంస్థలతో అగ్రిమెంట్ చేయాలి. తాగునీరు, విద్యుత్తు, ఇంటర్నెట్ సహా సదుపాయాలన్నీ కల్పించాలి. సెప్టెంబరు 21: పుర, నగరపాలక సంస్థల్లో 203 క్యాంటీన్లను సెప్టెంబరు 21లోగా ప్రారంభించాలి.

# ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 15: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ముఖ్యమైన హామీలలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కూడా ఒకటి. దీనిపై ప్రకటన ఎప్పటి నుండి వస్తుందా అని ఏపీ ప్రజలు ఆసక్తికరంగా ఎదురు చూస్తూ ఉన్నారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని త్వరలో అమలు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్నాటక వంటి రాష్ట్రాలలో ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఈ నిర్ణయం స్ఫూర్తి పొందిందని, ఎలాంటి లోపాలు లేకుండా విజయవంతంగా అమలు చేసేందుకు సమగ్ర పరిశోధనలు నిర్వహిస్తామని రెడ్డి తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రవేశపెట్టడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని మహిళా ప్రయాణికులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కడప పర్యటనకు వచ్చిన మంత్రి రాంప్రసాద్ రెడ్డికి టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. రాంప్రసాద్ రెడ్డి నేడు కడపలోని విజయదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

# సిఐడి నుండి మాజీ మంత్రి రోజాకు పిలుపు.?




ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 15: వైఎస్సార్ కాంగ్రెస్ నేత ఆర్కే రోజాకు త్వరలో సీఐడి నుంచి పిలుపు రాబోతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రోజా రూ.100 కోట్లు దోచుకున్నారని ఆరోపణలు ఉన్నాయి.ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి విడుదలైన నిధుల్లో నుంచి ఒక్క రూపాయి కూడా ఆ కార్యక్రమానికి ఖర్చు పెట్టలేదట.ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్, స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లో కానీ క్రీడా శాఖలో కానీ ఎక్కడా కూడా ఆ నిధులను వాడలేదట. ఈ రూ.100 కోట్ల కుంభకోణంలో మాజీ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్‌రెడ్డి, ఇతర అధికారులు కూడా భాగమే అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆల్రెడీ సీఐడికి కేసు వెళ్లింది కాబట్టి.. స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యాలయంపై రైడ్లు చేసి కీలకమైన పత్రాలు కూడా స్వాధీనం చేసుకోనున్నారు. అతి త్వరలో సీఐడి నుంచి మొదటి నోటీసు రోజాకే వెళ్లనుందని తెలుస్తోంది.

# విద్యావ్యవస్థలో మార్పులకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం.!

-డ్రాప్ అవుట్స్, మౌలికసదుపాయాలపై ఉన్నతాధికారులతో సమీక్ష.

-ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జులై 15 నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాక్ పాక్ ఇవ్వాలని కీలక నిర్ణయం.

2లో



# పోటాపోటీగా వేలంపాటలు.

ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 15:



మహానంది. మండలంలోని యు బొల్లవరం గ్రామంలో వెలసిన ఈశ్వర, చెన్నకేశవ, ఆంజనేయ స్వామి ఆలయాలకు సంబంధించిన పంట భూముల వేలాలు పోటాపోటీగా శనివారం కొనసాగాయి. గ్రామంలోని శివ, రామాలయం వద్ద వేలాలు ఈవో స్వర్ణముకి ఆధ్వర్యంలో జరిగాయి. పోటాపోటీగా రైతులు వేలం పాటలో పాల్గొన్నారు. దాదాపు 80 ఎకరాల దేవుని మాన్యం భూములకు వేలాలు నిర్వహించగా గత మూడు సంవత్సరాల క్రితం నిర్వహించిన వేలాల నందు వచ్చిన ఆదాయం కంటే పెరిగిందని పూర్తి వివరాలు వేలాలు పూర్తి అయ్యాయని వాటిని లెక్కించి వెల్లడిస్తామని ఈవో స్వర్ణముకి తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఆలయాలకు సంబంధించిన మాజీ దేవస్థానం చైర్మన్ తు రగ శ్రీనివాసులు, మహానంది ఎస్సై 2 బాలచంద్రుడు, ఏఎస్ఐ రామకృష్ణ తో పాటు గ్రామ రైతులు నరసింహులు శ్రీపతి వెంకటసుబ్బయ్య గ్రామ మాజీ సర్పంచ్ మదర్ వలి తో పాటు వేలంపాటలో పాల్గొన్న రైతులు పాల్గొన్నారు. మహానంది మండలంలో మహానంది దేవస్థానం తర్వాత అత్యధికంగా వ్యవసాయ భూములు కలిగిన గ్రామం యు బొల్లవరం గ్రామం.ద

# చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు


## ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి.

-ఎమ్మెల్యే చేతుల మీదుగా స్టూడెంట్స్ కిట్స్ పంపిణి కార్యక్రమం.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే

-ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కార్యకర్తలకు పిలుపు.




ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు జూన్ 15: చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రానెష్ కుమార్ విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు స్టూడెంట్ స్కిట్స్ పంపిణీ చేశారు. ముందుగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని విద్యార్థులు అందరూ ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత హోదాల్లో స్థిరపడి బావి భారత పౌరులుగా దేశానికి సేవ చేయాలని అన్నారు

ఓర్వకల్లు మండలాన్ని పరిశ్రమల హబ్ గా చంద్రబాబు నాయుడు గుర్తించారని మండలంలోని ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని విద్యార్థులకు తెలియజేశారు. మండల వ్యాప్తంగా 10,000 మొక్కలు నాటే కార్యక్రమం ఎంపీడీవో చేపట్టడం జరిగిందని మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు అందరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ని అభినందించిన రెడ్ క్రాస్ బృందం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 15:



నంద్యాల పార్లమెంటు చరిత్రలో మొట్టమొదటిసారిగా మహిళ పార్లమెంట్ సభ్యురాలుగా ఎన్నికైన డాక్టర్ బైరెడ్డి శబరి ని రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతి కుమార్ ఆధ్వర్యంలో నేడు నంద్యాల జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ బృందం కలిసి దుశ్శాలువతో మెమొంటో అందజేసి అభినందనలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు రిటైర్డ్ నంద్యాల జనరల్ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ పి.బాబన్ ,చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ మారుతి కుమార్, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ కు సహకరించాలని మేడమ్ కి విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించారు.

# రేషన్ మాఫియా అడ్డుకట్ట వేసేవారు లేరా?

## -వెలుగోడు కేంద్రంగా రేషన్ మాఫియా.

**- లక్షలాది రూపాయలు దండుకుంటున్న రేషన్ మాఫియా.**

**-బండి ఆత్మకూరు మండలంలో ఒక శాఖకు లక్ష రూపాయలు అందుతున్న వైనం.**

ఆంధ్ర ప్రగతిబండి ఆత్మకూరు జూన్ 15:




రేషన్ మాఫియాకు బండి ఆత్మకూరు మండలంలో ఒక ప్రముఖ శాఖకు దాదాపు నెలకు లక్ష రూపాయలు అందుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో వెలుగోడు కేంద్రంగా రేషన్ మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. బండి ఆత్మకూరుమండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతినెల రెండవ వారం నుండి బియ్యం కొనుగోలు చేసి స్టాక్ పాయింట్ గా ఏర్పాటు చేసుకొని రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ రేషన్ బియ్యం రవాణా చేస్తున్న మాకు ఏమీ తెలియదు అన్నట్లుగా సంబంధిత శాఖలు వ్యవహరించడంతో మామూలు తీసుకుంటున్న ప్రముఖ శాఖ సహకరించడంతో రేషన్ మాఫియా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. మండలంలో రేషన్ మాఫియా జరుగుతుందని ప్రముఖ పత్రికల్లో వచ్చిన అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వెతుకమవుతున్నాయి. గ్రామస్థాయిలో నిఘా పెట్టవలసిన సంబంధిత అధికారులు తెలిసిన పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. మండలంలో ఎవరు రేషన్ మాఫియా చేస్తున్నారు. రేషన్ బియ్యాన్ని ఎక్కడికి తరలిస్తున్నారు అన్న విషయాలు తెలిసిన మామూలు అందడంతో ఆయా శాఖల అధికారులు వదిలివేయడంతోనే రేషన్ మాఫియా జోరుగా సాగుతుందని మండలంలో చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేస్తారని ఆశిద్దాం.

# సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం.!

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 15:

నంద్యాల పట్టణంలోని ఆరవ వార్డు జగజ్జన నగర్ లో ఉన్న డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కార్యాలయం దగ్గర వృద్ధులకు, వితంతువులకు హిజ్రాలకు 3000 నుండి 4 వేల రూపాయల పెన్షన్ పెంచినందుకు, డయాల సిస్ వ్యాధిగ్రస్తులకు 10000 పెంచినందుకు అలాగే మంచంలో ఉన్న వాళ్లకు వీల్ చైర్ కు పరిమితమైన వికలాంగులకు 15000 రూపాయలు పెంచినందుకు, వికలాంగులకు 3000 నుండి 6000 పెన్షన్ పెంచినందుకు డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి వికలాంగుల అందరూ కలిసి పలాభిషేకం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పట్టణ మహిళా కార్యదర్శి వహీదా హాజరై వికలాంగులతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రకారము సామాజిక పింఛన్లు మరియు వికలాంగుల పెన్షన్ 3000 నుండి 6000 చేస్తానని



హామీ ఇచ్చి జులై నెలలో వికలాంగుల కు 6000 పెన్షన్ తో పాటు మూడు నెలల బకాయిలతో కలిపి మొత్తం 15 వేల రూపాయలు,వృద్ధులు వితంతువులకు 4000 పింఛను మరియు బకాయిలు 3000 కలిపి ?7,000 ఇవ్వడం జరుగుతుందని, వికలాంగుల పెన్షన్ పెంపు ఫైళ్ళపై సంతకం పెట్టి జీవో కూడా విడుదల చేయడం జరిగిందని దీనివలన వికలాంగుల కుటుంబాలతో పాటు వృద్దులు, వితంతువుల కుటుంబాలు కూడా చాలా సంతోషంగా ఉన్నాయన్నారు.

గత ప్రభుత్వంలో వికలాంగులకు పెన్షన్ ఒక రూపాయి కూడా పెంచలేదని, ఆ మూడు వేల రూపాయలు కూడా టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు పెంచిన పింఛన్ అని గుర్తు చేశారు.రాష్ట్రంలో ఉన్న 30 లక్షల వికలాంగుల కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని, పించనుతో పాటు వికలాంగులకు ఇంటి స్థలాలు, లోన్స్, మ్యారేజ్ ఫండ్స్ కూడా ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సభ్యులు కిరణ్ కుమార్, ఎల్లయ్య, జహీరుద్దీన్, ఖాదర్ బాషా, మనన్, నబి రసూల్, చాంద్ బి,శివ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ తొలగింపు చర్యలు వెంటనే మానుకోవాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 15:

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత క్రింది స్థాయిలో ఆ పార్టీకి చెందిన నాయకులు అక్కడక్కడ మధ్యాహ్న భోజన కార్మికులను స్వచ్ఛభారత్ కార్మికులను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులువి . యేసు రత్నం ఏ. నాగరాజు సిఐటి యు జిల్లా సహ కార్యదర్శి బాల వెంకట్ తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఉద్యోగుల పట్ల కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలు చేపట్టి అక్రమ తొలగింపులకు పాల్పడినందుకే ఈరోజు వైసీపీ ప్రభుత్వం ఓడిపోయి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. ఈ ప్రభుత్వానికి మద్దతుగా అనేకమంది కష్టజీవులు ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చిన్న చిన్న ఉద్యోగులు తమ సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఈ ప్రభుత్వం ద్వారా తమకు న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతోనే ఈ ప్రభుత్వానికి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకురావడం జరిగింది. ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమి నాయకులు ఏ ఒక్కరికి తమ ప్రభుత్వం అన్యాయం చెయ్యరు అని అందరికీ న్యాయం ఈ ప్రభుత్వం చేస్తుందని వాగ్దానం చేశారు . కానీ నేడు అధికారంలోకి వచ్చినటువంటి ఎన్డీఏ ప్రభుత్వం




నాయకులు కిందిస్థాయిలో మధ్యాహ్నం భోజనము కార్మికులు స్వచ్ఛభారత్ కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఫీల్డ్ అసిస్టెంట్లులను ఇప్పుడు స్కూల్ స్కావెంజర్లనువిధుల్లో నుంచి తొలగించి తమకు అనుకూలమైన వారిని ఆ ఉద్యోగాల్లో పెట్టాలనే ప్రయత్నం పెద్ద ఎత్తున జరుగుతుంది కానీ ఇది సరైనటువంటి పద్ధతి కాదని గత ప్రభుత్వం ఈ విధంగా చేసింది కాబట్టే ఆ ప్రభుత్వాన్ని ఇంటికి పంపి ఎన్డీఏ ప్రభుత్వానికి అధికారంలోకి తీసుకురావడం జరిగింది. కానీ ఇప్పుడు మళ్లీ అదే పద్ధతిని ఎన్డీఏ ప్రభుత్వ నాయకులు చేస్తూ ఉన్నారు. ఉద్యోగులు కార్మికులు ఈ ప్రభుత్వం పై పెట్టుకున్న ఆశలకు విరుద్ధంగా చేయడం సరైన పద్ధతి కాదు. ఈ ప్రభుత్వం వాగ్దానం చేసినట్టు వారికి ఉద్యోగ భద్రత వారి సంక్షేమానికి చర్యలు వేతనాల పెంపు పని భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అట్లాగే రాజకీయ వేధింపులు లేకుండా అక్రమ తొలగింపులు లేకుండా వారిని కాపాడాల్సిన బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వాని ది ఆ నాయకులది అని వారన్నారు. చిన్న చిన్న కారు ఉద్యోగుల ఆందోళన చేస్తున్నప్పుడు వారి పోరాటానికి మద్దతు ఇచ్చినటువంటి పార్టీ నాయకులు మేం మీకు అండగా ఉంటామని చెప్పినటువంటి నాయకులే నేడు వాళ్ళ ఉద్యోగాలను తీసివేసి వారి కడుపులనుకొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆ ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా ఉండే విధంగా పాలన కొనసాగించాలని వారికి అలాంటి భరోసా కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం చేయనటువంటి సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం చేసి మరింత మన్నన పొందే విధంగా చర్యలు ఉండాలని వారు కోరారు. వెంటనే జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు అక్రమ తొలగింపులకు అడ్డుకట్ట వేయాలనిఈ చర్యలను అదుపు చేయాలని వారు కోరారు. మరింత వారికి సేవ చేసి వారి మన్ననలు పొందే విధంగా ఈ ప్రభుత్వం ఉండాలని వారు కోరారు. అలా కాకుండా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఉద్యోగులను కక్ష సాధింపు చర్యలు చేపట్టి వారిని భయాందోళనకు గురి చేయవద్దని ఈ ప్రభుత్వం వాగ్దానం చేసిన విధంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు .జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు అక్రమ తొలగింపు లేకుండా చూడాలని కక్ష సాధింపు లేకుండా చూడాలని కోరారు.

# విద్యావ్యవస్థలో మార్పులకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 15: ఏడాదిలోగా పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి లోకేష్ శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... కొత్తగా చేపట్టాల్సిన పనులతో పాటు గత ప్రభుత్వ హయాంలో అర్థంతరంగా నిలిచిపోయిన ఫేజ్-2 పనులు, ఫేజ్-3 పనులన్నీ ఏడాదిలోగా పూర్తిచేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంపై అధికారులను ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం రుచిగా, నాణ్యతతో ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా

మధ్యాహ్నభోజన పథకం డైరక్టర్ అంబేద్కర్ కు లోకేష్ సూచించారు. పాఠశాలల్లో పారిశుధ్యం నిర్వహణకు సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఇతర రాష్ట్రాల్లో స్కూల్స్ శానిటేషన్ కు సంబంధించిన విధానాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు మారిన విద్యార్థుల సంఖ్య, అందుకు గల కారణాలను విశ్లేషించి సమగ్ర నివేదిక ఇవ్వాలని సమగ్ర శిక్ష ఎస్పీడీని ఆదేశించారు. బడిలో చేరి మధ్యలో మానేసిన జనరల్ డ్రాప్ అవుట్స్ వివరాలు కూడా అందజేయాలని అన్నారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులకు పాఠశాల ఎంత దూరంలో అందుబాటులో ఉంది అనే వివరాలతో నివేదిక రూపొందించాలని కోరారు. గత ఐదేళ్లలో ఎన్ని పాఠశాలలు మూతపడ్డాయి, అందుకు గల కారణాలను కూడా తెలియజేయాలని అన్నారు. దేశంలోనే బెస్ట్ లైబ్రరీ మోడల్ ఎక్కడ ఉందో తెలుసుకుని, సమీక్ష చేసి అందుకు సంబంధించిన నోట్ ను కూడా అందజేయాలని డైరెక్టర్ లైబ్రరీస్ ను ఆదేశించారు. బైజూస్ కంటెంట్, ఐఎఫ్ బి వినియోగం మీద సమగ్ర నోట్ ను సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీబీఎస్ఈ పాఠశాలల మీద సమగ్ర నోట్ తో పాటు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోయే 82వేల మంది విద్యార్థులకు సంబంధించి ఏం చర్యలు తీసుకున్నారు, అదే విధంగా ఈ ఏడాది కాలంలో విద్యార్థులకు ఏ రకమైన శిక్షణ ఇవ్వాలో సమగ్ర నోట్ ఇవ్వాలని మంత్రి లోకేష్ చెప్పారు. స్టూడెంట్ కిట్ ను అందించడాన్ని ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని అన్నారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జులై 15 నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాక్ పాక్ అందించాలని లోకేష్ ఆదేశించారు. గత ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు

పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాక్ పాక్ ఇవ్వకపోవడం పట్ల లోకేష్ ఆశ్చర్యానికి గురయ్యారు. పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా విద్యార్థులు ఎలా చదువుతారని అధికారులతో అన్నారు. తక్షణమే పాఠ్యపుస్తకాల పంపిణీ కి ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.

ఇంటర్ విద్యార్థుల కోసం ఈ నూతన విధానాన్ని అమలుచేయనున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కొనుగోలు చేసి, మూలన పడేసిన సైకిళ్ల వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఇకపై ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరుగుతాయని లోకేష్ స్పష్టం చేశారు. గతంలో తమ ప్రభుత్వం అమలుచేసిన పారదర్శక విధానాలను మళ్లీ తీసుకువస్తామని చెప్పారు. అదేవిధంగా పూర్తిస్థాయిలో కేంద్ర నిధులను వినియోగించుకునే విధంగా తగిన ప్రణాళికలు తయారుచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ సౌరభ్ గౌర్, స్కూల్ ఇన్ ఫ్రా కమిషనర్ భాస్కర్ కాటమనేని, స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ అంబేద్కర్, అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి నిధి మీనా, పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ ప్రసన్న కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో చేనేత అభివృద్ధికి కేంద్రమంత్రి హామీ.

**-రాష్ట్రమంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి.**

ఆంధ్ర ప్రగతి ధర్మవరం జూన్ 15:

ధర్మవరంలో చేనేత రంగం అభివృద్ధికి తగిన సహకారం అందించేందుకు కేంద్ర టెక్స్టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు హామీ ఇచ్చారు. చేనేత కేంద్రమైన ధర్మవరంని అభివృద్ధి చేసేందుకు కేంద్రం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న సత్యకుమార్ యాదవ్ కి కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్య కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో చేనేతలు తనపై ఎంతో నమ్మకంతో అండగా నిలిచి గెలిపించారన్నారు. వారి రుణం తీర్చుకోవడానికి ధర్మవరంలో మార్కెటింగ్ వ్యవస్థ, టెక్స్టైల్స్ పార్కు, మెగా క్లస్టర్ మంజూరు చేసి పట్టు పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు సహకరించాల్సిందిగా కోరారు. దీనిపై కేంద్ర మంత్రి స్పందిస్తూ చేనేత అభివృద్ధికి హామీ ఇచ్చారు. ఇదే విధంగా సత్యకుమార్ కోరిక మేరకు తొందరలోనే ధర్మవరానికి వస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.



## మంగళవారం నుండి విరూపాపురం నందు తితిదే ధార్మిక కార్యక్రమాలు.

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**



ఆంధ్ర ప్రగతి ఆదోని జూన్ 15:
ఈ నెల 18వ తేదీ నుండి 21వ తేదీ వరకు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదోని మండలం, విరూపాపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల పాటు ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చే మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భక్తులతో ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు న్యాయకంటి భీమిరెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## మహాకవి శ్రీ శ్రీ సేవలు చిరస్మరణీయం

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ.**


**-జూన్ 15 న మహాకవి శ్రీ శ్రీ వర్థంతి .**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 15:
డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావు వర్థంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీశ్రీ ఏప్రిల్ 30, 1910 జన్మించారు. శ్రీరంగం శ్రీనివాసరావు శ్రీశ్రీ గా ప్రసిద్ధుడయ్యాడు. అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘ స్థాపక అధ్యక్షుడిగా, సినిమా పాటల రచయితగా ఆయన ప్రసిద్ధుడు.మహాకవిగా శ్రీశ్రీ విస్తృతామోదం పొందాడు. మహాప్రస్థానం ఆయన రచించిన కావ్యాల్లో ప్రసిద్ధమైనది.చిన్న వయస్సులోనే రచనలు చేపట్టిన శ్రీశ్రీ 18వ ఏట "ప్రభవ" అనే కావ్యసంపుటిని ప్రచురించారు. శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం, మరోప్రపంచం, అనంతం లాంటి రచనలు ఆయనకు ఎనలేని పేరు తెచ్చిపెట్టింది. విమర్శకులకు విమర్శలతోనే సమాధానం ఇవ్వగలిగే చరురత ఇతనిలో కనిపిస్తుంది. శ్రీశ్రీ జనరల్ నాలెడ్జి, శ్రీశ్రీ కొటేషన్లు,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు,మొదటి"రాజా లక్ష్మీ ఫౌండేషను" అవార్డు, సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డులు, నేషనల్ ఫిలిం అవార్డు, నంది అవార్డు లాంటి ఎన్నో పురస్కారాలు పొందిన మహాకవి జూన్ 15 - 1983 న అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.
మరో ప్రపంచం మరో ప్రపంచం మరో ప్రపంచం పిలిచింది పదండి ముందుకు, పదండి త్రోసుకు! పోదాం పోదాం పైపైకి! పదండి ముందుకు పదండి అని ఉవెత్తున లేచి గర్జించిన సింహం వలె కవిత్వం తో ప్రజలను చైతన్యపరిచి మహాకవి అని కొనియాడబడ్డారు.ఇలాంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటు వారి అడుగుజాడల లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

## రాష్ట్రంలో టీడీపీ గెలిచిందని అజ్మీర్ మరియు బొంబాయి హాజీ అలీ దర్గా నందు మొక్కు తీర్చుకున్న డిఎన్.బాబు

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 15:
2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని అలాగే నంద్యాల ఎమ్మెల్యే గా ఎన్.ఎండి.ఫరూక్ మరియు నంద్యాల ఎంపీ గా బైరెడ్డి శబరి గెలవాలని అలా గెలిస్తే రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ షరీఫ్ మరియు బొంబాయి లోని హాజీ అలీ దర్గాహ్ ను సందర్శించి చాదర్ మరియు ఫాతెహా సమర్పిస్తానని మొక్కుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎం డి ఏ కూటమి అఖండ విజయం సాధించడంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అలాగే నంద్యాల నియోజకవర్గానికి సంబంధించి నంద్యాల ఎమ్మెల్యేగా %ఽ% రాష్ట్ర మంత్రి గా శ్రీ ఎన్.ఎండి.ఫరూక్ ప్రమాణ స్వీకారం చేసి అలాగే నంద్యాల ఎంపీ గా బైరెడ్డి శబరి బాధ్యతలు చేపట్టనున్న సందర్భముగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, నా మొక్కుబడిలో భాగంగా రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ షరీఫ్ ను సందర్శించి హాజరత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ (ర.అ) దర్గాహ్ నందు చాదర్ సమర్పించి అలాగే బొంబాయి హాజీ అలీ దర్గాహ్ ను సందర్శించి ఫాతెహా సమర్పించి మొక్కుబడి తీర్చుకున్న నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఐటీడీపీ అధ్యక్షులు దూదేకుల నరేష్ బాబు (డి.ఎన్.బాబు)...



## రోడ్డుకు మరమ్మతులు చేపట్టండి మహాప్రభో.!

**-గుంత మయం.. గుండెల్లో భయం!**

**-ఆ పెద్ద గుంతతో పొంచి ఉన్న ప్రమాదం! -ద్విచక్ర వాహనదారులు ఆదమరిస్తే అంతే!**

ఆంధ్ర ప్రగతి మహానంది, జూన్ 15:
మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్ట యందు గిద్దలూరు నంద్యాల జాతీయ రహదారి వద్ద గుంతల రోడ్లపై వాహనదారులకు ప్రయాణం ప్రమాదకరంగా మారింది. వర్షాకాలం కావడంతో,రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో ఎక్కడ గుంత ఉందో.. ఏ పక్కన గొయ్యి ఉందో తెలియక ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. చినుకు పడితే, ఎక్కడ గుంత ఉందో తెలియని పరిస్థితి నెలకొంది.రాత్రి వేళ గుంత పడిన మార్గంలో ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీంతో ఎదురుగా వస్తున్నా, వాహనం పక్కకు ఆగడం తప్ప మరో మార్గం లేకుండా పోవడంతో, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పగలే ఇటువంటి పరిస్థితి ఉంటే రాత్రి వేళలో ఎప్పుడూ ఎటువంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి దాపురించింది.దీంతో వాహనదారులు బేజార్ అవుతున్నారు.తక్షణమే ఆర్ అండ్ బీ అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలు పోతే గాని అధికారులు పట్టించుకోరా, అని వాహనదారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## సంక్షేమం, అభివృద్ధి దిశగా సీఎం అడుగులు.

**- మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**

**-అందుకు నిదర్శనమే సీఎంగా చంద్రబాబు నాయుడు చేసిన తొలి 5 సంతకాలు.**

**-నంద్యాల ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తాం.**

**-మంత్రి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించుకున్న అధికారులు**





ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 15:

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి అడుగు వేశారని న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమం శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులుగా ఎన్ఎండి ఫరూక్ ప్రమాణ స్వీకారం చేసినా అనంతరం మొదటిసారిగా నంద్యాలకు విచ్చేసిన సందర్భంగా టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు అందరూ కలిసి ఫరూక్ కి ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. సీఎంగా చంద్రబాబు నాయుడు గురువారం తొలి 5 సంతకాలు మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సస్ ఫైల్స్‌పై సంతకాలు చేయడం గొప్ప విషయమన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ప్రజాసంక్షేమం కోసం రంగంలోకి దిగడం చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమైందన్నారు.
అలాగే నంద్యాల ఎమ్మెల్యేగా నన్ను , బైరెడ్డి శబరిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించిన నంద్యాల నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నంద్యాల ప్రజలకు తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సీఎంగా బాధ్యతలు తీసుకున్న మరుసటి రోజే అతి ముఖ్యమైన హామీల అమలుకు తొలి 5 సంతకాలు చేయడం.. ఆయన నిబద్ధతకు నిదర్శనమన్నారు. తొలి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టారని, 16,347 టీచర్ ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. చదువుకున్న యువత ఈ ఎన్నికల్లో టీడీపీ వైపు నిలబడ్డారని, వారి నమ్మకాన్ని తొలి సంతకంతో సీఎం చంద్రబాబు నాయుడుగారు నిలబెట్టారన్నారు. వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తూ రెండో సంతకాన్ని చేశారన్నారు. ఇప్పుడు ఇస్తున్న 3 వేల పింఛనును 4 వేలకు పెంచుతూ... చంద్రబాబు గారు తన 3వ సంతకాన్ని చేశారని వివరించారు. వచ్చే నెల నుంచి దివ్యాంగులకు 6 వేలు, వృద్ధులు, వితంతువులకు 4 వేల పింఛను అందుతుందన్నారు. గత ప్రభుత్వం కక్షపూరితంగా మూసివేసిన అన్నా క్యాంటీన్లను తిరిగి ఓపెన్ చేసేలా తన 4 వ సంతకాన్ని చంద్రబాబు చేశారని, ఇక నుంచి పేద ప్రజలు 5 రూపాలయకే కడుపు నిండా తిండి తినొచ్చని పేర్కొన్నారు. యువతకు ప్రాధాన్యతనిస్తూ.. వారిలో ఉన్న నైపుణ్యాలను తెలుసుకునేందుకు నైపుణ్య గణన(స్కిల్ సెన్సస్) చేయనున్నారని, అందుకు 5వ సంతకాన్ని స్కిల్ సెన్సస్ ఫైల్‌పై పెట్టి బాటలు వేశారన్నారు. ఈ సర్వే ద్వారా యువతకు ఎలాంటి ఉద్యోగాలు కావాలి అనేది తెలుసుకుని అందుకు అనుగుణంగా ఉపాధి కల్పన చేస్తారని చెప్పారు. కాబట్టి ఇచ్చిన మాట ప్రకారం నారా చంద్రబాబు గారు యువతకు, పింఛనుదారులకు, నిరుపేదలకు పెద్దపీట వేశారని, రాబోయే రోజుల్లో తప్పకుండా అన్ని హామీలు అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి ముఖ్య నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విధేయత, విశ్వసనీయతకు

# మారుపేరు

# ఎన్ ఎండి ఫారుక్.!



- తెలుగుదేశం పార్టీనే నమ్ముకున్న నాయకుడు.
- అధికారం ఉన్నా..లేకపోయినా టిడిపి లోనే.
- మంత్రి పదవులు... డిప్యూటీ స్పీకర్,ఎమ్మెల్సీ పదవులు పొందిన నేత.
- 2024 ఎన్నికల్లో నంద్యాల అసెంబ్లీ నుండి భారీ గెలుపు .
- అన్నివర్గాల్లో మంచి పేరున్న అందరివాడు.
- సీనియర్ టిడిపి నేత మంత్రిఎన్.ఎం.డి.ఫరూక్.!





ఆంధ్ర ప్రగతి
అమరావతి జూన్ 15:

రాజకీయాల్లో అధికారం కోసం పార్టీలు మారే నాయకులను చూస్తున్నాం.రాజకీయనేతలు ఎన్నికల ముందు అధికారంలోకి ఏ పార్టీ వస్తుందో విశ్లేషించి ఆ పార్టీలోకి వెళ్ళడం పరిపాటిగా మారిపోయింది.దేశంలో ఏ పార్టీలో చూసినా నాయకులు పార్టీలు మారిన వారిని చూస్తున్నాం.నమ్ముకున్న పార్టీ అధికారంలో ఉన్నా,పార్టీ అధికారంలోకి లేకపోయినా పార్టీని నమ్ముకున్న ఏకైక సీనియర్ నాయకుడు ఎన్.ఎం.డి.ఫరూక్.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీని నమ్ముకున్నారు.2004 నుంచి నేటివరకు తెలుగుదేశం పార్టీలో విజయాలు,అపజయాలు జరిగిన విషయం తెలిసిందే.పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా పార్టీ మారకుండా అధిష్టానం చెప్పినట్లు నడుచుకుంటూ వస్తున్నారు. 2009 లో 2017 ఉపఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అదేశాల మేరకు పోటీ నుండి



మంత్రి ఎన్ఎండి ఫారుక్ 1981లో నంద్యాల పట్టణంలోని చాంద్ బడా నుండి కౌన్సిలర్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి అనేకసార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు, అనేక మంత్రి పదవులతోపాటు, డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్సీగా పొందడం తో మరోసారి మంత్రిగా నియమించడంతో తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ,విధేయత విశ్వసనీతకు పెద్దపీట వేస్తూ మరొకసారి 8 పార్క్ ను మంత్రిని చేసిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మంత్రి మంత్రి ఎన్ ఎం డి ఫారుక్ నాయకత్వంలో నంద్యాల నియోజకవర్గం మరోసారి అభివృద్ధి పథంలో పరుగులు పెట్టాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

తప్పుకొని మరొకరికి ఎమ్మెల్యే సీటునుత్యాగం చేశారు.2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎన్.హెచ్.భాస్కర్ రెడ్డి నీ పోటీలో నిలపడంతో ఆ ఎన్నికల్లో పరాజయం పొందారు.2017 ఉపఎన్నికల్లో భూమా బ్రహ్మానందరెడ్డి విజయం కోసం ఎన్ ఎండి ఫారుక్ ఎంతగానో శ్రమించారు.సీనియర్ నాయకుడు,పెద్ద మనసు వుండడంతో అధిష్టానం ఆదేశాలు శిరసావహించి తెలుగుదేశం పార్టీ కోసం కృషిచేశారు.స్వర్గీయ నందమూరి తారకరామారావు 1983 లో తెలుగుదేశం పార్టీ నీ స్థాపించడం,కాంగ్రెస్ పాలనలో పడిన కష్టాలనుంచి విముక్తి చేయాలని పలు సంక్షేమ పథకాలు తీసుకొని రావడంతో భారీ విజయం సాధించింది. సినీనటుడు, నందమూరి తారక రామారావు నంద్యాల అసెంబ్లీ టికెట్టు ఎన్.ఎం.డి.ఫరూక్ కు కేటాయించడంతో మొదటి సారి ఎమ్మెల్యే గా గెలుపొందారు.1985,1999 లో మొత్తం మూడుసార్లు ఎమ్మెల్యే గా గెలుపొందడం తో మంత్రి పదవులతో పాటు,డిప్యూటీ స్పీకర్ ,ఎమ్మెల్సీ గా ఎన్నో పదవులుపొందారు.నంద్యాలలో ఆయన హయాంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చిన్న చెరువు,పెద్ద చెరువు అభివృద్ధికి కృషి చేశారు.పట్టణంలో వివిధ ప్రాంతాల్లో 14 వాటర్ ట్యాంకు లు ,సి,సి.రోడ్లు రావడానికి కృషి చేశారు.రాజకీయంగా ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.నంద్యాల ప్రజలకు గతంలో శ్రీనివాస నగర్ నుంచి ఆత్మకూరు,మహానంది వైపు వెళ్ళాలంటే ఎంతో ఇబ్బందులు పడేవారు.ప్రజల ఇబ్బందులు గమనించిన ఫరూక్ శ్రీనివాస నగర్ ప్రాంతంలో ఉన్న తన సొంత స్థలాన్ని ప్రభుత్వానికి పెద్ద మనసు చేసుకొని ఇవ్వడంతో శ్రీనివాస నగర్ నుంచి ఆత్మకూరు బస్టాండ్ వరకు ప్రభుత్వం రోడ్డు సౌకర్యం కల్పించడంతో నంద్యాల పట్టణం ఎంతగానో అభివృద్ధి చెందడంతో పాటు బాలాజీ కాంప్లెక్స్,ఫరూక్ నగర్ ఎన్నో కాలనీలు వెలిశాయి.నంద్యాల పట్టణం అన్ని గ్రామాలకు కేంద్రబిందువు కావడంతో పట్టణ జనాభా పెరిగిపోయింది.ఈ నేపథ్యంలోనే పద్మావతి నగర్ నుండి మున్సిపల్ కార్యాలయం వెళ్లడానికి మరలా ఫరూక్ సొంత స్థలం ఇవ్వడంతో రహదారి నిర్మాణం సుగమం అయింది.ఎన్నో పదవులు వచ్చినా అన్ని సామాజిక వర్గాల ప్రజలతో మమేకమయ్యేవారు.2004 ఎన్నికల్లో శిల్పా మోహన్ రెడ్డి ఎన్నికల్లో కి రావడంతో కాంగ్రెస్ పార్టీ తరుపున 2004,2009 ఎన్నికల్లో విజయం సాధించారు.అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నీ ఏర్పాటు చేయడంతో భూమా నాగిరెడ్డి వైసిపి లో చేరారు.భూమా నాగిరెడ్డి వైసిపి లో చేరడం,కాంగ్రెస్ పార్టీలో వున్న మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.అంతకు ముందు 2009 లో అధిష్టానం ఆదేశాల మేరకు ఎన్.హెచ్.భాస్కర్ రెడ్డి నీ తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం టికెట్ అవకాశం ఇవ్వడంతో ఫరూక్ ఎన్నికల్లో సుడిగాలి పర్యటనలు చేశారు.2014 లో కాంగ్రెస్ పార్టీ నుంచి



తెలుగుదేశం పార్టీలో చేరిన శిల్పా మోహన్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వడంతో రెండవసారి పార్టీ అధిష్టానం మేరకు ఆయన ఎన్నికల్లో సహాయ సహకారాలు అందించారు. అనంతరం భూమా నాగిరెడ్డి వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరడం కొంతకాలానికి గుండెపోటుతో మరణించడం, అదే సమయంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీని వేడి జగన్ సమక్షంలో వైసీపీ లో చేరడం జరిగింది. అయితే అనారోగ్యంతో భూమా నాగిరెడ్డి మృతిచెందడంతో ఉపఎన్నికలు అనివార్యమైంది.మూడో సారి సీనియర్ నేత ఫరూక్ కు టికెట్ ఇవ్వకుండా భూమా వీర శేఖర్ రెడ్డి కుమారుడు భూమా బ్రహ్మ నంద రెడ్డి కి తెలుగుదేశం పార్టీ టికెట్టు కేటాయించడంతో ఆయన విజయానికి ఎన్ ఎండి ఫారుక్ కీలక పాత్ర పోషించారు.నాలగవ సారి 2019 ఎన్నికలో కూడా సీనియర్ నేత ఫరూక్ కు టికెట్ ఇవ్వకుండా భూమా కు మరోసారి అవకాశం ఇవ్వడంతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభంజనం లో వైసిపి 151 సీట్లు గెలిచి ప్రభంజనం సృష్టించింది.ప్రస్తుత వైసిపి ప్రభుత్వం పాలన,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి, 52 రోజులు జైల్లో పెట్టడడంతో తెలుగుదేశం పార్టీ పై ప్రజల్లో విపరీతమైనసానుభూతి పెరిగింది.ఈ నేపథ్యంలో నంద్యాల తెలుగుదేశం అసెంబ్లీ స్థానానికి పోటీ పెరిగింది.ఇప్పటికే నంద్యాల తెలుగుదేశం పార్టీ నీ నమ్ముకున్న సీనియర్ నాయకుడు ఎన్.ఎం.డి.ఫరూక్,భూమా బ్రహ్మ నంద రెడ్డి,ఏవి.సుబ్బారెడ్డి,ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన సీనియర్ న్యాయవాది తాటిరెడ్డి తులసిరెడ్డి ఉన్నారు.నంద్యాలలో మైనార్టీ ఓటు బ్యాంకు అధికంగా ఉండడంతో అధికార,ప్రతి పక్ష పార్టీలు మైనార్టీలకు సీటు కేటాయించాలని నిర్ణయానికి వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం గా మారింది.కాని ఈ నేపథ్యంలో నంద్యాల నియోజకవర్గంలో మైనార్టీ ఓటు బ్యాంకు అధికంగా ఉండడంతోఎన్.ఎం.డి.ఫరూక్ కు తెలుగుదేశం పార్టీ టికెట్టు కేటాయించింది. వైసిపి ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతతో పాటు మాజీ సీఎం చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేయడంతో పాటు వైసిపి ప్రభుత్వం లో ఈ ఒక్క అభివృద్ధి మరియుప్రజలు సంతోషంగా లేకపోవడం తో పాటు, ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చేయలేకపోవడం తో పాటు ఏపీ ప్రజలపై ల్యాండ్



టైటిలింగ్ యాక్ట్ ను బలవంతంగా రుద్దడంతో ప్రజలు తమ ఆస్తులకు ఎక్కడ రక్షణ లేకుండా పోతుందో ననే భయంతో టీడీపీకి మద్దతు పలికారు. అదేవిధంగా నంద్యాల నియోజకవర్గం నుండి మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి తనయుడు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి రెండవసారి ఎమ్మెల్యేగా టికెట్ సాధించి బరిలో నిలిచారు. శిల్పా కుటుంబానికి గత 20 ఏళ్లుగా నంద్యాల నియోజకవర్గంలో ప్రత్యేకమైన ఓటు బ్యాంకు తో పాటు ఆర్థిక అండదండలు ఉండడం కలిసి వచ్చే అంశమైనప్పటికీ, వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రతతో పాటు నంద్యాలను మైనార్టీ నియోజవర్గంగా తెలుగుదేశం పార్టీ సీటు కేటాయించడంతో రాజకీయ సమీకరణాలు మారి ఉత్కంఠగా పోరు ఉపందుకున్నాయి. ఎన్నికల సమయంలో తెలుగుదేశం అభ్యర్థి ఎన్ ఎండి ఫారుక్ కు భారీ ప్రమాదం నుండి బయటపడటంతో పాటు, తాను మరోసారి ఎన్నికల్లో పోటీ చేయనని, ఇవే చివరి ఎన్నికలని నంద్యాల నియోజకవర్గ ప్రజలందరూ మరోసారి తనను గెలిపించాలని ఎన్ఎండి ఫారుక్ కోరడంతో, ఈ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పై 12,533 ఓట్ల మెజార్టీతో మరోసారి ఎన్ ఎండి ఫారుక్ ఘన విజయం సాధించారు. తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ విధేయత విశ్వసనీయతకు మారుపేరుగా ఉన్న ఎన్ ఎండి ఫారుక్ కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి మంత్రివర్గంలోకి తీసుకొని మైనార్టీ సంక్షేమంతో పాటు న్యాయశాఖ మంత్రిగా పదవి ఇచ్చారు. దీంతో నంద్యాల నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో ఉన్న మైనార్టీలందరు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

